క్లుప్తంగా

గోశాల పశుగ్రాసానికి సాయం



పశుగ్రాసం కోసం చెక్కు అందిస్తున్న ట్రస్ట్ సభ్యులు

మలికిపురం: గ్రామానికి చెందిన వారధి ట్రస్టు సభ్యులు బట్టేలంకలో ఉన్న గోశాలలో పశుగ్రాసం పంపిణీకి రూ.20 వేల చెక్కు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు శృంగారపు గంగాధర రామారావు, దొంగ శివకృష్ణ, కర్రా మల్లికార్జునరావు, ఆచంట శ్రీనివాసరావు పాల్గొన్నారు. గోశాలను చత్రఫణి అనే యువకుడు నిర్వహిస్తున్నాడు. ఇతడు గోమూత్రం ద్వారా క్యాన్సర్ నివారణకు మందును స్థానిక రోగులకు ఉచితంగా ఇస్తున్నాడు.

82 మద్యం సీసాలు స్వాధీనం

అంబాజీపేట: అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు ఎస్సై ఎ.చైతన్యకుమార్ తెలిపారు. తొండవరం గ్రామానికి చెందిన పేరాబత్తుల నాగేశ్వరరావు ఊరి చివర 82 మద్యం సీసాలను అక్రమంగా తరలిస్తున్నారన్నారు. నాగేశ్వరరావును అదుపులోకి తీసుకుని 82 మద్యం సీసాలను స్వాధీనం పర్చుకుని సీజ్ చేసి కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

ఘనంగా 'సంగీత' జయంతి



పినపళ్లలో సంగీత విగ్రహానికి నివాళులర్పిస్తున్న అభిమానులు

ఆలమూరు: మండలంలోని వివిధ గ్రామాల్లో మాజీ మంత్రి సంగీత వెంకటరెడ్డి జయంతి మంగళవారం ఘనంగా జరిగింది. పినపళ్లలో గానుగ చెట్టు వద్ద ఉన్న మాజీ మంత్రి సంగీత విగ్రహానికి శ్రీకృష్ణదేవరాయ కాపు అభ్యుదయ సంఘం అధ్యక్షుడు చల్లా ప్రభాకరరావు ఆధ్వర్యంలో అభిమానులు ఆలమూరు నుంచి ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. మాజీ మంత్రి సంగిత అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. అనంతరం మాజీ మంత్రి సంగిత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రామానుజుల శేషగిరిరావు, చల్లా నానాజీ, చల్లా భూషణం, చిన్నం హరిబాబు, శిరిగినీడి పట్టాభి పాల్గొన్నారు.

గోదావరి మాతకు పున్నమి హారతి

ఆలమూరు: జొన్నాడ అఖండ గౌతమీ గోదావరి తీరాన గౌతమీ గోదావరి మాతకు అఖండ పున్నమి హారతి జరిగింది. శోభకృత్ నామ సంవత్సర మార్గశిర శుద్ధ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం సాయంకాలం ప్రముఖ వేద పండితుడు ద్విభాష్యం రవికృష్ణ శర్మ ఆధ్వర్యంలో మహిళ భక్త బృంద సభ్యులు శాస్త్రోక్తంగా ఈ పున్నమి హారతిని చేపట్టారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య మహిళలు గోదావరి మాతకు అఖండ పున్నమి హారతిని ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఏసుక్రీస్తు సూచించిన సన్మార్గంలో నడవాలి

మామిడికుదురు: ఏసుక్రీస్తు సూచించిన సన్మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు నడవాలని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు సూచించారు. నగరం సీయోను ప్రార్థనా మందిరంలో మంగళవారం రాత్రి జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కేక్ కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరిపైన ఏసు క్రీస్తు కరుణ ఉండాలని చిట్టిబాబు అభిలాషించారు. రెవరెండ్ ఉండ్రు మోహనరావు, ఉండ్రు మోజెస్ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు మానవాళికి ఆదర్శం

ఆలమూరు: లోక రక్షకుడు యేసుక్రీస్తు బోధనలు, సందేశాలు మానవాళికి ఆదర్శమని ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మండలంలోని నర్సిపూడిలోని స్వస్థత ప్రార్థన శిబిరంలో సోమవారం రాత్రి నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మత ప్రబోధకులు సంధ్యారాణి, జాషువా రాంబాబు, పార్టీ నేతలతో కలసి క్రిస్మస్ కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. పార్టీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, రాష్ట్ర సేవాదళ్ సంయుక్త కార్యదర్శి చల్లా ప్రభాకరరావు, ఎంపీపీ టి.లక్ష్మణరావు, జెడ్పీటీసీ తోరాటి సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బస్సు కింద పడి బాలుడి మృతి

అయినవిల్లి: మోటార్‌సైకిల్‌ను స్కూల్ బస్సు ఢీకొన్న ఘటనలో పదేళ్ల బాలుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించి స్థానిక ఎస్సై సురేష్‌బాబు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ముమ్మిడివరం మండలం రెడ్డివారిపాలెంకు చెందిన రెడ్డి లోవరాజు, అతని భార్య వెంకటలక్ష్మి ఇద్దరు కుమారులు దుర్గా వెంకటేష్ (10), అఖిల్‌తో కలసి కొత్తపేట మండలం వానపల్లి వెళ్లి తిరిగి వస్తుండగా అయినవిల్లి మండలం శంకరాయగూడెం వద్ద ముమ్మిడివరం శ్రీనివాస ఇంజినీరింగ్ కాలేజీకి చెందిన బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో దుర్గా వెంకటేష్ అక్కడికక్కడే మృతి చెందగా మిగిలిన వారు స్వల్పగాయాలతో బయటపడ్డారు. ఎస్సై సురేష్ ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.



గోపాలపురంలో ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో వాలీబాల్ ఆడుతున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి



రాజోలులో క్రీడాజ్యోతి వెలిగించి పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు



ముక్తేశ్వరంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో వాలీబాల్ ఆడుతున్న ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు



అంబాజీపేటలో క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ వరలక్ష్మి

దేశంలోనే అతిపెద్ద క్రీడా సంబరం

- ఎమ్మెల్యే జగ్గిరెడ్డి, వరప్రసాదరావు, చిట్టిబాబు
- ఘనంగా ఆడుదాం ఆంధ్ర ప్రారంభం

రావులపాలెం: దేశంలోనే అతిపెద్ద క్రీడా సంబరం ఆడుదాం ఆంధ్ర అని ప్రజలకు వ్యాయామంపై అవగాహన పెంచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, ఆడుదాం ఆంధ్ర అనేది సచివాలయం స్థాయి నుంచి, రాష్ట్ర స్థాయి వరకు జరిగే అతి పెద్ద క్రీడా మహోత్సవం అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గోపాలపురంలో ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలను ఆయన ప్రారంభించారు. విలేకరులతో జగ్గిరెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ ఆరోగ్య సురక్ష నిర్వహించిన తరువాత వచ్చిన నివేదికల ఆధారంగా మన సమాజంలో జీవనశైలి సంబంధిత రుగ్మతలు పెరుగుతున్నాయని గ్రహించి, వాటిని నివారించడానికి ఉత్తమ మార్గాల్లో ఒకటి వ్యాయామం, వివిధ క్రీడల్లో పాల్గొనకపోవడంతో ప్రజలకు అవగాహన పెంచవచ్చని ఈ ఆడుదాం ఆంధ్రా క్రీడల సంబరాలకు శ్రీకారం చుట్టారన్నారు. అనంతరం ఆటల పోటీలను ప్రారంభించి ఆటగాళ్లతో సరదాగా వాలీబాల్ ఆడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ బొక్కా ప్రసాద్, సర్పంచ్ సబ్బితి మోహనరావు, మాజీ ఎంపీటీసీ కర్రి వీర్రెడ్డి, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొక్కా వెంకటలక్ష్మి, మాజీ జెడ్పీటీసీ సాకా ప్రసన్నకుమార్, ఎండీపీఓ రాజేంద్రప్రసాద్, సెక్రటరీ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

రాజోలు: గ్రామీణ క్రీడాకారులకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ఎంతో ప్రోత్సాహంగా నిలుస్తుందని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. మంగళవారం రాజోలు బాలుర ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను క్రీడాజ్యోతి వెలిగించి ఎమ్మెల్యే రాపాక ప్రారంభించారు. ఎమ్మెల్యే రాపాక వాలీబాల్ సర్వీస్ చేసి పోటీలకు శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే రాపాక మాట్లాడుతూ సీఎం జగన్ ఆలోచనలతో ఆడుదాం ఆంధ్ర పోటీలకు సచివాలయ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు నిర్వహిస్తున్నారన్నారు. గ్రామాల్లో క్రీడలపై పట్టు ఉన్న వారికి గుర్తించి వారికి ప్రోత్సాహం ఇవ్వడమే ఆడుదాం ఆంధ్ర లక్ష్యమన్నారు. సర్పంచ్ రేవు జ్యోతి, ఏఎంసీ చైర్‌పర్సన్ గుబ్బల రోజారమణి, జెడ్పీటీసీ మట్టా శైలజ, ఎంపీటీసీలు చెల్లింగి లక్ష్మీఈశ్వరి, కొపనాతి పుష్పలత, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టా ఏడుకొండలు, గ్రామశాఖ అధ్యక్షుడు కొప్పాడి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. శివకోడు సచివాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో రాజశేఖర్‌రెడ్డి టీం విజయం సాధించింది. సర్పంచ్ నక్కా రామారావు, ఉప సర్పంచ్ కోళ్ల సునీత, పంచాయతీ కార్యదర్శి కోటయ్యలు రాజశేఖర్‌రెడ్డి టీంకు రూ.2 వేలు నగదు బహుమతి అందజేశారు. అలాగే పలు సచివాలయాల్లో జరిగిన పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

అయినవిల్లి: వయస్సు మీరే వరకూ ఆరోగ్యంగా ఉండేందుకూ ఆటల ఆడటం మంచి ప్రక్రియ అని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. మంగళవారం అయినవిల్లి మండలం ముక్తేశ్వరం జెడ్పీ ఉన్నత పాఠశాల, ముక్తేశ్వరం వైవీఎస్ అండ్ బీఆర్ఎం కళాశాలలో ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ప్రారంభించారు. వాలీబాల్ ఆడి పలువుర్ని ఆశ్చర్యపరిచారు. కార్యక్రమంలో ఎంపీడీఓ తాడి శ్రీవెంకటచార్య, ఎంఈఓ కనకదుర్గ, జెడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాసరావు, ఎంపీపీ మట్టపర్తి నాగవిజయలక్ష్మి, వైస్ ఎంపీపీ బయ్యా చినబాబు, పార్టీ మండల అధ్యక్షుడు కుడుపూడి విద్యాసాగర్, స్థానిక సర్పంచ్ కుడుపూడి శాంతావతి, ఎంపీటీసీ యడ్ల కిరణ్ తదితరులు ఉన్నారు.

మామిడికుదురు: మండలంలోని 18 గ్రామాల్లో ఆడుదాం ఆంధ్ర పోటీలను ఆయా గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు. మగటపల్లిలో సర్పంచ్ సూరిశెట్టి లక్ష్మి, లూటుకుర్రులో మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు అడబాల తాతకాపు, పాశర్లపూడిలంకలో సర్పంచ్ తెలగారెడ్డి సూర్యప్రకాశరావు, మామిడికుదురులో ఎంపీటీసీలు వర్ధినేని రాము, నయినాల సీతామహలక్ష్మి, పెదపట్నంలంకలో సర్పంచ్ సుందరనీడి చిన్ని, ఎంపీటీసీ కొమ్ముల జంగమయ్య పోటీలను ప్రారంభించారు. కార్యక్రమాల్లో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కొమ్ముల రాము, బొలిశెట్టి భగవాన్, వైఎస్సార్ సీపీ నేతలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

పి.గన్నవరం: క్రీడా రంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని తహసీల్దార్ జి.రవీంద్రనాథ్ ఠాగూర్ అన్నారు. పి.గన్నవరంలోని శింగంశెట్టి ప్రభావతి జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఎంపీడీఓ ఎం.భారతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఠాగూర్ మాట్లాడుతూ క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సాహిస్తుందని అన్నారు. క్రీడా కోర్టులను తహసీల్దార్‌తో పాటు, ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, సర్పంచ్ బొండాడ నాగమణి ప్రారంభించారు. మండల పార్టీ అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర రావు, సర్పంచ్ గుడాల రామారావు, ఎస్ఎంసీ చైర్మన్ గూటం శ్రీనివాస రావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆలమూరు: గ్రామీణ ప్రాంత యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆటాడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు. జెడ్పీటీసీ తోరాటి సీతా మహాలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ యనమదల నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని చెముడులంకలోని ఎస్‌టీఎస్ఎన్ఎస్ జెడ్పీ హైస్కూల్‌లో సర్పంచ్ తమ్మన శ్రీనివాసు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటాడుదాం ఆంధ్రా పోటీలను మంగళవారం వారు ప్రారంభించారు. తొలి దశలో గెలుపొందిన విజేతలను వివరాలు నమోదు చేసుకుని ఉన్నతాధికారులకు నివేదించారు. ఎంపీడీఓ కె.జాన్‌లింకన్, తహసీల్దార్ ఐపీ శెట్టి, ఈఓపీఆర్‌డీ రాజ్‌కుమార్, గ్రామ సచివాలయ ఉద్యోగులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

అంబాజీపేట: గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడమే సీఎం జగన్ లక్ష్యమని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు దొమ్మేటి సత్యమోహన్, పార్టీ మండల శాఖ ప్రధాన కార్యదర్శి నాగవరపు నాగరాజులు అన్నారు. మాచవరం నాలుగు సచివాలయాల పరిధిలో ఎంపీడీఓ కె.సత్యనారాయణ మూర్తి అధ్యక్షతన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నేతల నాగరాజు, సర్పంచ్‌లు కోట బేబి రాణి, దొంగ నాగేశ్వరరావు, నాగాబత్తుల శాంతకుమారి, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

సఖినేటిపల్లి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం గ్రామీణ స్థాయిల్లోని క్రీడాకారుల్లో టాలెంట్ వెలికి తీసేందుకు దోహదపడుతుందని ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. మంగళవారం రామేశ్వరం జెడ్పీ ఉన్నత పాఠశాల ఆటస్థలంలో ఆడుదాం-ఆంధ్రా కార్యక్రమంను ఎమ్మెల్యే రాపాక ప్రారంభించారు. ఎంఈవో డి.కిషోర్ కుమార్, జెడ్పీటీసీ దొండపాటి అన్నపూర్ణ, ఎంపీపీ వీరా మల్లిబాబు, వైస్ ఎంపీపీ రుద్రరాజు చినరాజా, సర్పంచ్ కట్టా ఉమామహేశ్వరరావు, పరిషత్ కోఆప్షన్ మెంబర్ బళ్ల నోబుల్ ప్రభాకర్, నెడ్‌క్యాప్ డైరెక్టర్ పాటి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్రేయపురం: క్రీడాభివృద్ధికి, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా పేరుతో ప్రతిష్ఠాత్మక కార్యక్రమం చేపట్టిందని ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మండలంలోని లొల్ల గ్రామంలో జరిగిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడా జ్యోతిని వెలిగించి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. అలాగే ఆత్రేయపురం మహాత్మాగాంధీ జూనియర్ కాలేజీ ప్రాంగణంలో జరిగిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి ఎంపీపీ కుండ అన్నపూర్ణ, పార్టీ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కప్పల శ్రీధర్, వైస్ ఎంపీపీ పెన్మెత్స బంగారాజు, మండల పార్టీ కన్వీనర్ కనుమూరి శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట: బాల, బాలికలకు విద్యతో పాటు క్రీడలపై ఆసక్తిని పెంపొందించడానికే రాష్ట్ర ప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్ర' పేరుతో క్రీడా సంబరాలకు శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. నియోజకవర్గ కేంద్రం కొత్తపేటలో మంగళవారం ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ప్రారంభించారు. వాలీబాల్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో అముడా చైర్మన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు, ఎంపీపీ మార్గన గంగాధరరావు, మండల పార్టీ అధ్యక్షుడు ముత్యాల వీరభద్రరావు, అవిడి సర్పంచ్ రెడ్డి చంటి, జిల్లా ఎస్టీ విభాగం అధ్యక్షుడు కుర్రా శ్రీను, ఎంపీడీఓ మహేశ్వరరావు, ఎంఈఓ మట్టపర్తి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మలికిపురం: ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడాభివృద్ధే సీఎం జగన్ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. మంగళవారం మలికిపురంలో ఆడుదాం ఆంధ్ర క్రీడలను ఆయన ప్రారంభించారు. కార్పొరేట్ కంపెనీలకే పరిమితం అవుతున్న క్రీడలను పేదలకు దగ్గర చేశారని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అడబాల వీర బ్రహ్మాజీ రావు, నాయకులు కేఎస్ఎన్ రాజు, పాటి శివకుమార్, గెడ్డం తులసీ భాస్కరరావు, సర్పంచ్ గెడ్డం రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ రహితంగా అర్హులందరికీ లబ్ధి

- ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి
- కొత్తపేటలో గడప గడపకూ..



కొత్తపేటలో పేద కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తున్న ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి

కొత్తపేట: గత ప్రభుత్వ పాలనకు విరుద్ధంగా నేటి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో పార్టీ రహితంగా అర్హులందరికీ లబ్ధి చూకూరిందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. స్థానిక కొప్పిశెట్టివారి వీధి ప్రాంతంలో మంగళవారం ఎమ్మెల్యే జగ్గిరెడ్డి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటా వివిధ పథకాలు పొందిన లబ్ధిదారులు జగ్గిరెడ్డికి సాదరంగా స్వాగతం పలికారు. ఆయా కుటుంబాలకు వివిధ పథకాల ద్వారా ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తూ వాటిని వివరించారు. ఇవన్నీ అందాయా? వలంటీర్ వస్తున్నారా? అని ప్రశ్నించారు. దానికి ప్రతిగా వారు అన్నీ అందాయని, వలంటీర్ సేవలు బాగున్నాయని ఆనందంగా చెబుతూ వైఎస్ జగన్ ప్రభుత్వం పట్ల, ఎమ్మెల్యే జగ్గిరెడ్డి పట్ల అభిమానం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబం ఆర్థికాభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో సీఎం జగన్ ఈ సంక్షేమ పథకాలు రూపొందించారన్నారు. ఏపీలో సీఎం జగన్ పరిపాలన దేశానికే స్ఫూర్తిగా నిలిచిందన్నారు.

కార్యక్రమంలో అముడా చైర్మన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు, ఎంపీపీ మార్గన గంగాధరరావు, పార్టీ మండల అధ్యక్షుడు ముత్యాల వీరభద్రరావు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జ్ ముసునూరి వెంకటేశ్వరరావు, పర్సన్ డీఎస్, ఎంపీటీసీ రేవాడి నాగమణి, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు పోతుల చంద్రావతి, గ్రామ పార్టీ అధ్యక్షుడు సలాది బ్రహ్మాజీ, గ్రామ పార్టీ నాయకులు సలాది మావాజీ, రాయుడు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత చదువులకు పెద్దపీట



విద్యార్థులకు ట్యాబ్‌లు అందిస్తున్న ఎమ్మెల్యే రాపాక

రాజోలు: రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం పెద్దపీట వేస్తుందని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. మంగళవారం రాజోలు ఉన్నత పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థులకు మంజూరైన ట్యాబ్‌లను ఎమ్మెల్యే రాపాక పంపిణీ చేశారు. ఉన్నత పాఠశాల విద్య నుంచే సాంకేతిక పరిజ్ఞానం అందించాలని సీఎం జగన్ సంకల్పించారన్నారు. ఆ దిశగా విద్యార్థులకు ఎంతో విలువైన ట్యాబ్‌లు అందిస్తున్నారన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఫలితాలు సాధించే దిశగా బోధనలు చేస్తున్నారన్నారు. జెడ్పీటీసీ మట్టా శైలజ, సర్పంచ్ రేవు జ్యోతి, ఎంటీసీలు చెల్లింగి లక్ష్మీఈశ్వరి, కొపనాతి పుష్పలత, మట్టా ఏడుకొండలు, దార్ల పెదబాబు, అడబాల జానకీరామ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టాలిచ్చిన అందరికీ ఇళ్ల స్థలాలు చూపించి తీరుతాం



లొల్లలో లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు చూపిస్తున్న ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

ఆత్రేయపురం: ఇళ్ల పట్టాలు అందించిన ప్రతి ఆడపడుచుకి స్థలాన్ని చూపించి వారి సొంతింటి కలను నెరవేర్చి చూపిస్తామని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మండలంలోని లొల్ల గ్రామంలో లొల్ల, మెర్లపాలెం, వాడపల్లి గ్రామాలకు చెందిన 299 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా సీఎం జగన్ రాష్ట్రంలో సొంత ఇళ్లు లేని వారు ఎవరూ ఉండకూడదనే దృఢ సంకల్పంతో 30 లక్షలకుపైగా లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు అందజేశారని, నియోజకవర్గంలో సుమారు 17 వేల మందిపైనే లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందించామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కుండ అన్నపూర్ణ, జెడ్పీటీసీ బోణం సాయిబాబు, పార్టీ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కప్పల శ్రీధర్, మండల పార్టీ కన్వీనర్ కనుమూరి శ్రీనివాసరాజు, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు కొల్లి శ్యామ్‌సన్, సర్పంచ్ పోచిరాజు బాబూరావు, ఎంపీటీసీ తూము రాంబాబు, తూము తాతాజీ, దాట్ల సూర్యనారాయణరాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు సాయి శ్రీనివాస్

పి.గన్నవరం: సీపీఎస్‌ను రద్దు చేసి, పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర ఎస్టీయూ అధ్యక్షుడు ఎల్.సాయి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఎంపీపీ హాలులో మండల ఎస్టీయూ సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. మండలశాఖ అధ్యక్షుడు ఎస్.బాలాజీ అధ్యక్షత వహించగా, శ్రీనివాస్ ముఖ్య అతిథిగా మాట్లాడారు. ప్రభుత్వం ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఉపాధ్యాయులపై అదనపు భారాన్ని తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు. మండల శాఖ నూతన గౌరవాధ్యక్షుడిగా కత్తుల ఆనందరావు, అధ్యక్షుడిగా నల్లా బాలాజీ, ఆర్థిక కార్యదర్శిగా నీతిపూడి శ్రీనివాస్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఎస్టీయూ భవనానికి రూ.50 వేల విరాళం..

పి.గన్నవరంలో ఎస్టీయూ భవన నిర్మాణానికి పోతవరం ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కత్తుల ఆనందరావు రాష్ట్ర ఎస్టీయూ అధ్యక్షుడు శ్రీనివాస్ చేతుల మీదుగా మంగళవారం రూ.50 వేల విరాళం అందించారు. ఆనందరావును ఎస్టీయూ నాయకులు, సభ్యులు, ఉపాధ్యాయులు అభినందించారు.

లక్కవరం సొసైటీ వద్ద ధర్నా

మలికిపురం: మండలంలోని లక్కవరం వ్యవసాయ సహకార సంఘం వద్ద మంగళవారం రైతులు, గ్రామస్తులు ధర్నా చేశారు. ధర్నానుద్దేశించి రైతులు ముదునూరి సత్య సీతారామరాజు, గంటా నాయుడు మాట్లాడుతూ సొసైటీలో అవకతవకలు జరిగాయన్నారు. ఇటీవల సొసైటీలో కొందరు దాడి చేసి రికార్డులు మాయం చేశారని చెప్పారు. దీనిపై సొసైటీ సీఈఓ నార్ని పుల్లేశ్వరరావు పోలీసులకు ఫిర్యాదు చేయగా సీఈఓ పుల్లేశ్వరరావు వేలి ముద్రలను పోలీసుల విచారణలో గుర్తించారని తెలిపారు. సీఈఓపై కేసు నమోదు అయినా అతడిని విధుల నుంచి తొలగించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు తక్షణ చర్యలు తీసుకుని సీఈఓపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో సాకా వెంకటేశ్వర్లు, ఆదుర్తి వెంకట్రావు, గంటా చిన్ని, తదితరులు పాల్గొన్నారు. కాగా ఈ వివాదంపై సొసైటీ చైర్మన్ మంగెన ముత్యాలును వివరణ కోరగా సొసైటీలో ఎటువంటి అవకతవకలు జరగలేదన్నారు. సొసైటీలో రికార్డులు ధ్వంసమయ్యాయని సీఈఓ పుల్లేశ్వరరావు పోలీసులకు ఫిర్యాదు చేశారని, అయితే విచారణలో సీఈఓ వేలిముద్రలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారన్నారు. సీఈఓ వేలిముద్రలు సీఈఓ సీటు వద్దే ఉన్నాయని, రికార్డుల ధ్వంసం వద్ద లేవని, పైగా ఎటువంటి అపహరణలు సొసైటీలో జరగలేదని అన్నారు. ఉన్నతాధికారుల విచారణలో నేరం రుజువైతే సీఈఓపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

రంగా ఆశయ సాధనకు కృషి చేయాలి

ఘనంగా వంగవీటి వర్ధంతి



ఆలమూరు ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు అందజేస్తున్న రంగా అభిమానులు



అయినవిల్లిలో రంగా విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు

ఆలమూరు: పేదల ఆశాజ్యోతి, మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహనరంగా ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని మండల శ్రీకృష్ణదేవరాయ కాపు అభ్యుదయ సంఘం అధ్యక్షుడు చల్లా ప్రభాకరరావు అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో రంగా వర్ధంతి మంగళవారం జరిగింది. ప్రభాకరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతిలో పార్టీలకతీతంగా పలువురు కాపు నాయకులు పాల్గొన్నారు. స్థానిక బస్టాండ్ నుంచి సంఘ నేతలతో కలసి బయలుదేరి రథం వీధిలోని రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రంగా అభిమానులు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యాధికారుల సమక్షంలో రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. అలాగే సంధిపూడి, పినపళ్ల, జొన్నాడ, చొప్పెల్ల గ్రామాల్లోని రంగా విగ్రహాల వద్ద ఆయన అభిమానులు వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అంబాజీపేటలో..

అంబాజీపేట: ప్రముఖ కాపు నాయకుడు వంగవీటి రంగా వర్ధంతి వేడుకలను అంబాజీపేటలో మంగళవారం నిర్వహించారు. అంబాజీపేట జెడ్పీ హైస్కూల్ ఎదురుగా ఉన్న రంగా విగ్రహానికి పలువురు నాయకులు, అభిమానులు, యువకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాచవరంలో జనసేన నాయకుల ఆధ్వర్యంలో రంగా వర్ధంతి నిర్వహించారు.

పి.గన్నవరంలో..

పి.గన్నవరం: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి విజయవాడ మాజీ ఎమ్మెల్యే దివంగత వంగవీటి మోహనరంగా అందించిన సేవలు చిరస్మరణీయమని పి.గన్నవరం కాపు సంక్షేమ సంఘ నాయకుడు అడ్డగళ్ల వెంకట సాయిరామ్ అన్నారు. స్థానిక అక్విడెక్టు పార్కులో రంగా వర్ధంతిని సాయిరామ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. రంగా విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఆయన అందించిన సేవలను కొనియాడారు. వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వరరావు, నాయకులు నల్లా పెదకాపు, దూనబోయిన రవిచంద్ర, వాసంశెట్టి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేటలో..

కొత్తపేట: మాజీ ఎమ్మెల్యే వంగవీటి రంగా వర్ధంతి సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో కాపు నాయకులు, రంగా అభిమానులు ఘనంగా నివాళులర్పించారు. దానిలో భాగంగా అవిడిలో ఎంపీటీసీ దూళి సూరిబాబు ఆధ్వర్యంలో రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొత్తపేట, వాడపాలెం, వానపల్లి, మందపల్లి, గంటి గ్రామాల్లో రంగా విగ్రహాలకు కాపు నాయకులు, రంగా అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మామిడికుదురులో..

మామిడికుదురు: మాజీ ఎమ్మెల్యే, కాపు నేత వంగవీటి మోహన్‌రంగా వర్ధంతి సందర్భంగా ఆయనకు మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. పెదపట్నంలంకలో ఉన్న రంగా విగ్రహానికి వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు కొమ్ముల రాము, దేవస్థానం ట్రస్టీ కొమ్ముల ట్రస్టీ కొమ్ముల సూరిబాబు, పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాశర్లపూడి సెంటర్‌లో అఖిలపక్షం నేతలు రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అడబాల తాతకాపు, జాలెం శ్రీనివాసరావు, చుట్టుగుళ్ల కిశోర్, బోనం బాబు తదితరులు పాల్గొన్నారు.

సఖినేటిపల్లిలో..

సఖినేటిపల్లి: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి రంగా అని అంతర్వేదికర మాజీ సర్పంచ్ పోతురాజు నాగేంద్రకుమార్ అన్నారు. మంగళవారం అంతర్వేదికర సైకిల్‌షాపు సెంటర్లోను, కేశవదాసుపాలెం కాలువమొగ సెంటర్లోను నాగేంద్రకుమార్, శ్రీరత్న మెమోరియల్ ఎస్సీ సంక్షేమ సంఘం ఆధ్వర్యాన రంగా వర్ధంతి నిర్వహించారు.

మోరిపోడులో....

మోరిపోడులో పోలిశెట్టి గణేష్ ఆధ్వర్యాన రంగా విగ్రహానికి జనసేన, టీడీపీ కార్యకర్తలు, కాపు నాయకులు పూలమాలలు వేసి నివాళుర్పించారు. సర్పంచ్ ముప్పర్తి అలివేలు గంగా త్రివేణి, ఎంపీపీ మేడిచర్ల సత్యవాణి, నాయకులు జి.పెదకాపు, రంగా యూత్ అధ్యక్షుడు ముప్పర్తి నాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అయినవిల్లిలో..

అయినవిల్లి: రంగా జయంతిని అయినవిల్లిలో ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రంగా విగ్రహానికి ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గుత్తుల నాగబాబు, జెడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ బయ్యా చినబాబు, అంబాజీపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వేటుకూరి వెంకట్రాజు, కొనే చంద్రశేఖర్, బొంతు రాజేంద్రప్రసాద్ తదితరులు ఉన్నారు.

భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలి

రావులపాలెం: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలని వివిధ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం న్యాయవాదులు రావులపాలెంలో నిరసన వ్యక్తం చేశారు. బైక్ ర్యాలీగా రావులపాలెం చేరుకుని స్థానిక కళావెంకట్రావు సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. వీరికి జిల్లా కాంగ్రెస్ నాయకుడు కామన ప్రభాకరరావు మద్దతు ప్రకటించారు.